TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక :22 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ శనివారం.16.08.2025 పేజీలు : 8, వెల:రూ.2.00




## తెలంగాణ పోలీస్ భేష్



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: విధి నిర్వహణలో తెలంగాణ పోలీసుల సేవలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా కొనియాడారు. స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా కేంద్ర హోంశాఖ రాష్ట్రానికి చెందిన 21 మంది పోలీసులకు పతకాలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. "పతకాలు సాధించి తెలంగాణ ప్రతిష్టను దేశ స్థాయిలో చాటి చెప్పిన పోలీసు, ఫైర్, హోంగార్డు సిబ్బందికి నా అభినందనలు. విధి నిర్వహణలో అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించి ప్రతిష్టాత్మక శౌర్య పతకానికి ఎంపికైన కట్రావత్ రాజు నాయక్‌కు ప్రత్యేక అభినందనలు" అని సీఎం పేర్కొన్నారు.

ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు

శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఎ రేవంత్‌రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. మానవ జీవితంలో గీత బోధనలు ఎంతో ప్రభావశీలమైనవని శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మానవుడి ప్రతి దశలోనూ కృష్ణ భగవానుడు కొలువై ఉంటారని తెలిపారు.

శ్రీమహావిష్ణువు దశావతారాలలో శ్రీకృష్ణావతారం చాలా ప్రత్యేకమైందని పేర్కొన్నారు. దుష్టసంహారం కోసం మానవుడిగా జన్మించి మానవాళికి ఎంతో అవసరమైన భగవద్గీతను ప్రబోధించారని వివరించారు. శ్రీకృష్ణతత్వాన్ని సరిగ్గా అర్థం చేసుకుంటే ప్రతి పనిలో విజయం సాధించవచ్చని తెలిపారు. కృష్ణ భగవానుడి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని కోరారు.

## నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త..




హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తెలంగాణలోని నిరుద్యోగులకు రేవంత్ సర్కార్ శుభవార్త చెప్పింది. ఏపీపీ(అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పోస్టుల భర్తీకి తాజాగా తెలంగాణ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నోటిఫికేషన్ విడుదల చేసింది. మొత్తం 118 ఖాళీలు ఉన్నట్లు ప్రకటించింది. ప్రస్తుతం రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 285 ఏపీపీ పోస్టులు ఉండగా.. వాటిలో 120 మంది మాత్రమే సర్వీసులో ఉన్నారు. ఈ నేపథ్యంలో కొత్త నియామకాలకు ప్రభుత్వం అనుమతి తెలపడంతో డిపార్ట్‌మెంట్ ఆఫ్ ప్రాసిక్యూషన్ (డీవోపీ) పెద్దమొత్తంలో పోస్టులు భర్తీకి నోటిఫికేషన్ జారీ చేసింది. మల్టీ జోన్ 1-50 ఖాళీలు, మల్టీ జోన్ 2-68 ఖాళీలు ఉన్నాయి.

అర్హతలు:ఈ పోస్టులకు అభ్యర్థులు లా డిగ్రీ అర్హత కలిగి ఉండాలి. బార్ కౌన్సిల్ లో ఎన్ రోల్‌మెంట్ తప్పనిసరి. రాష్ట్రంలోని క్రిమినల్ కోర్టుల్లో కనీసం మూడేళ్ల న్యాయవాదిగా ప్రాక్టీస్ చేసిన అనుభవం ఉండాలి. వయోపరిమితి జూలై 2025 నాటికి 34 ఏళ్లు మించకూడదు. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ అభ్యర్థులకు సడలింపులు ఉంటాయి. పూర్తి వివరాలకు అధికారిక https://www.tgprb.in/ వెబ్‌సైట్‌ను సందర్శించండి.

ఎంపిక విధానం: రాత పరీక్ష ఉంటుంది. పేపర్ 1, 2 నిర్వహిస్తారు. పేపర్-1 అబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. పేపర్-2 డిస్క్రిప్టివ్ విధానంలో నిర్వహిస్తారు. మెరిట్ ఆధారంగా తుది జాబితాను ప్రకటిస్తారు. జీతం నెలకు రూ.54,220 నుంచి రూ.1,33,630 ఉంటుంది. అర్హత ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్ లో దరఖాస్తు చేసుకోవాలి.

## ఆర్ఎస్ఎస్‌కు సెల్యూట్



న్యూఢిల్లీ :అమృత్ తెలంగాణ: 'రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వందేండ్లుగా దేశానికి సేవ చేస్తోంది. వారి అంకితభావానికి నా సెల్యూట్' అని ప్రధాని నరేంద్రమోడీ అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడిక్కడ ఎర్రకోటపై నుంచి ఆయన జాతీయ జెండా ఎగురవేశారు. అంతకు ముందు త్రివిధ దళాల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. రాజ్‌ఘాట్, అమరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. అంతకుముందు ఎర్రకోటపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన రెండు ఎంఐ 17 హెలికాప్టర్లు పూల వర్షం కురిపించాయి. ఈ సందర్భంగా ఆపరేషన్ సిందూర్ బ్యానర్‌ను ప్రదర్శించారు. ఎర్రకోట నుంచి దేశాన్ని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ పై వ్యాఖ్యలు చేశారు. అలాగే భారత్‌ను శత్రు దుర్భేద్యంగా చేసేందుకు మిషన్ సుదర్శన్ చక్ర ప్రాజెక్ట్‌ను ప్రకటించారు. వచ్చే పదేండ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడుతుందనీ, దేశంలోని ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్టు భావిస్తారని చెప్పారు. మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేశారు. దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉందనీ, సాంకేతికత అభివృద్ధి కోసం విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తామని చెప్పారు. 2008 ముంబయి దాడులు సమీకృత భద్రతా ప్రణాళిక అవసరాలను పెంచాయనీ, దేశంపై దాడులు జరిగినప్పుడు మాత్రమే స్పందించేలా కాకుండా, ముందే సంసిద్ధతతో ఉండాలన్నారు. పదేండ్ల క్రితం రక్షణరంగంలో స్వయంసమృద్ధిపై దృష్టి పెట్టామనీ, ఇప్పుడు దాని ఫలితాలను చూస్తున్నామని అన్నారు.

మోడీ ప్రసంగంలో ముఖ్యాంశాలు

దేశంలో హైపవర్డ్ డెమోగ్రఫీ మిషన్‌ను అమలుచేస్తాం. దేశంలోని అవకాశాలను చొరబాటుదారులు లాక్కోకుండా చూడటమే దీని లక్ష్యం. ముఖ్యంగా ఆదివాసీల భూములను చొరబాటుదారులు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇకపై వారి ఆటలు సాగనీయం.

మన రైతులకు వ్యతిరేకంగా ఉండే ఎలాంటి విధానాలకైనా నేనే గోడలా అడ్డుపడతా.

ప్రధానమంత్రి వికసిత్ భారత్ రోజ్‌గార్ యోజన కింద ప్రయివేటు రంగంలో మొదటి ఉద్యోగం తెచ్చుకొన్నవారికి రూ.15 వేలు అందజేస్తాం.

దేశీయ ఉత్పత్తుల్ని మన వ్యాపారులు బోర్డులపై రాసి ప్రదర్శించాలి.

సముద్రంలో సహజవనరులు, గ్యాస్, చమురు అన్వేషణకు వీలుగా నేషనల్ డీప్ వాటర్ ఎక్స్‌ప్లోరేషన్ మిషన్ ప్రారంభిస్తాం.

శుభాంశు శుక్లా అంతరిక్ష యాత్ర దేశానికి గర్వకారణం. గగన్‌యాన్ మిషన్ కోసం భారత్ వేగంగా సిద్ధం అవుతోంది. భవిష్యత్‌లో సొంతం గా స్పేస్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం.

జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు దీపావళి లోపు వస్తాయి

బ్లాక్ మెయిల్‌కు ఇండియా తలవంచే రోజులు పోయాయి. ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ సత్తా చాటాం. అణుబాంబు బెదిరింపులను సహించేది లేదు.

సింధూ జలాల ఒప్పందంపై మరో మాట లేదు. నీరు, రక్తం కలిసి ప్రవహించవు. సింధూ నది జలాలపై భారత్‌కు పూర్తి హక్కులున్నాయి. ఏడు దశాబ్దాలుగా మన రైతులు అనేక ఇబ్బందులు పడ్డారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలకు వాటిని తరలిస్తాం. సింధూ ఒప్పందాన్ని అంగీకరించే ప్రసక్తే లేదు. దానిపై ఎప్పటికీ చర్చల ప్రసక్తే లేదు.


ఆపరేషన్ సిందూర్‌తో మన దేశ సత్తా చాటాం. మన సైనికులు ఊహకందని విధంగా శత్రువులను దెబ్బతీశారు. శత్రుమూకలను ఎప్పుడు ఎలా మట్టుబెట్టాలో సైన్యం నిర్ణయిస్తుంది. లక్ష్యం, సమయం ఎంచుకునే స్వేచ్ఛ త్రివిధ దళాలకే ఇచ్చాం. ఆపరేషన్ సిందూర్ హీరోలకు నా సెల్యూట్.

## ప్రజల మీద పన్నుల భారం



సిద్దిపేట :అమృత్ తెలంగాణ: ప్రజలపై పన్నుల భారం ఉండదని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం.. పంచుడు బంద్ చేసి.. పెంచుడు షురూ చేసిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. సిద్దిపేటలోని తన క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ పన్నులు తగ్గిస్తే, రేవంత్‌రెడ్డి పెంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ పాలనలో ప్రజలపై అప్పుల, పన్నుల భారం తప్పా అభివృద్ధి లేదన్నారు. ప్రజలపై పన్నులు వేయడం లేదని శాసనసభలో చెబుతున్నా.. దొడ్డి దారిన పన్నులు మోపుతున్నారని విమర్శించారు. పాలనలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందని, రోజుకో పన్ను వేస్తూ ప్రజలకు షాక్ ఇస్తోందని అన్నారు. గత నెల, ఈ నెలలో ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌లో రెండు వేల కోట్ల భారం వేశారన్నారు. గతంలో రూ.100 ఉన్న సర్వీస్ ట్యాక్స్‌ను రూ.200కు పెంచారని, వెహికిల్ సర్వీస్ ట్యాక్స్ రూ.400 నుంచి ఒక పర్సంటేజ్ పెంచారని, రోడ్ ట్యాక్స్‌నూ పెంచారని, త్వరలోనే భూ రిజిస్ట్రేషన్ల ధరలు పెంచనున్నారని తెలిపారు. ఫెనాల్టీల పేరిట గత నెల రూ. వెయ్యి కోట్లు, ఈ నెల రూ.వెయ్యి కోట్లు మొత్తం రూ.రెండు వేల కోట్ల భారం వేశారన్నారు. గతంలో రూ.7100 కోట్ల ట్యాక్స్ వసూలు అయితే.. గతేడాది రూ.6900 కోట్లు మాత్రమే వచ్చిందని, ప్రభుత్వ నిర్వాకం మూలంగా ప్రజల కొనుగోలు శక్తి తగ్గిందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ట్రాన్స్‌పోర్ట్‌లో ట్యాక్స్‌లు రద్దు చేసి పేదలకు సాయం చేశామన్నారు. రేవంత్‌రెడ్డి తుగ్లక్ చర్యల వల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఆర్అండ్‌బీ, పీఆర్‌లో అన్యూటి మోడల్‌లో రోడ్లు వేయాలని కుట్ర చేస్తున్నారని, దీన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పండుగకు ముందు వారం, తరువాత వారం ఆర్టీసీ చార్జీలు డబుల్ చేస్తున్నారని, సామాన్యులు ప్రయాణం చేయాలంటే భయపడుతున్నారని అన్నారు. మద్యం ధరలు రెండు సార్లు పెంచారని, ప్రతి గ్రామానికీ మద్యం షాపులు తెరిచి మహిళల తాళ్లు తెంపుతారారా అని ప్రశ్నించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వల్ల రాష్ట్రంలో స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ తగ్గిందన్నారు. వెంటనే ప్రజలపై పన్నుల భారాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు రాజనర్సు, మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, కనకరాజు, సాయిరాం, అరవింద్‌రెడ్డి, మహేష్, మోహన్‌లాల్ ఉన్నారు.

## త్యాగాలతో వచ్చిన స్వాతంత్ర్యాన్ని కాపాడుకుందాం



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: ఎందరో మహానుభావుల త్యాగాలు, జైలు జీవితాలు, ప్రాణత్యాగాలతోనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందని టీపీసీసీ అధ్యక్షులు మహేశ్‌కుమార్‌గౌడ్ తెలిపారు. సాహసోపేతమైన సాహసాలతో బ్రిటీష్ వారిని తరిమికొట్టామని గుర్తు చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన జాతీయ జెండాను ఎగురు వేశారు. అనంతరం మాట్లాడుతూ తొలి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశం కోసం తొమ్మిదేండ్లు జైలు జీవితాన్ని గడిపారని తెలిపారు. వారి త్యాగాలు గుర్తు చేసుకోవాల్సిన అవసరముందన్నారు. ఆర్ఎస్ఎస్ నాయకులు బ్రిటీష్ పాలకుల అడుగులకు, మడుగులొత్తారని విమర్శించారు. దేశానికి స్వాతంత్ర్యం వద్దంటూ బ్రిటీష్ ప్రభుత్వంలో అధికారం పంచుకోవడమే పరమావధిగా భావించారని ఆరోపించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పెట్టుబడిదారుల ప్రయోజనాలను రక్షిస్తోందని ధ్వజమెత్తారు. డీజిల్, పెట్రోల్ ధరలు పెరగడంతో పేదలపై తీవ్ర భారం పడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మహాత్మాగాంధీని హత్య చేసిన గాడ్సే వారసులే ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్నారని చెప్పారు. అలాంటి నాయకులే అధికారంలోకి వచ్చేందుకు విపరీతంగా ఓట్ల దొంగతనం చేస్తున్నారని విమర్శించారు. ఈ విషయాన్ని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ నిరూపించారని తెలిపారు. బీజేపీకి వ్యతిరేకంగా ఉన్న వ్యక్తులను ఓటర్ జాబితా నుంచి తొలగించడం దుర్మార్గమైన చర్యని అన్నారు. ఓట్ల తొలగింపుపై సుప్రీం కోర్టు కేంద్రానికి మొట్టికాయలు వేసిందని గుర్తు చేశారు. మహారాష్ట్రలో పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలిచిందనీ, అసెంబ్లీ ఎన్నికల్లో ఎందుకు ఓడిపోయామో అర్థం చేసుకోవాలని కోరారు. సింగల్ బెడ్ రూమ్ ఇంట్లో 45 ఓట్లు ఎలా ఉంటాయని చెప్పారు. భారత్ జోడో యాత్ర ద్వారా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయన తెలుసుకున్నారని చెప్పారు. జనాభా ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు దక్కాలంటూ రాహుల్ గాంధీ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. కులగణన చేసి బీసీ బిల్లు తీసుకురావడంతో సీఎం రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధి నిరూపించుకున్నారని కొనియాడారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట పదేండ్లుగా కేసీఆర్ పేద ప్రజలను మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో%ొ%పేదల కండ్లల్లో ఆనందం కనిపిస్తున్నదని తెలిపారు. ప్రజల ఆకాంక్షల మేరకు ప్రభుత్వం, పార్టీ సమన్వయంతో ముందుకు పోతున్నాయన్నారు. ప్రపంచంతో తెలంగాణ పోటీ పడేలా రాష్ట్రాన్ని తీర్చిదిద్దటమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కార్యక్రమంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు జగ్గారెడ్డి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, ఎంపీ అనిల్‌కుమార్ యాదవ్, మాజీ ఎంపీ హనుమంతరావు, సీనియర్ నాయకులు కుసుమకుమార్, ప్రొఫెసర్ కత్తి వెంకటస్వామి, మెట్టుసాయికుమార్, సేవాదళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధిలో ఆల్‌టైమ్ రికార్డు



విజయవాడ :అమృత్ తెలంగాణ: 2014లో ఆంధ్రప్రదేశ్ విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు మొదటి ముఖ్యమంత్రిగా ప్రజలు తనకు అవకాశం కల్పించారని ఏపీ సీఎం చంద్రబాబు తెలిపారు. అనుభవం, ప్రజల సహకారంతో కష్టపడి దేశంలో టాప్ 3 రాష్ట్రాల్లో ఒకటిగా ఏపీని నిలిపామన్నారు. విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జాతీయజెండాను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. "2019లో వచ్చిన ప్రభుత్వం ఐదేండ్ల పాటు రాష్ట్రాన్ని ధ్వంసం చేసింది. ఏపీ బ్రాండ్‌ను నాశనం చేసింది. వ్యవస్థను నిర్వీర్యం చేసింది. దీంతో రాష్ట్రం 30 ఏండ్లు వెనక్కి పోయింది. రూ.10 లక్షల కోట్ల అప్పులు, బకాయిలతో ఆర్థిక విధ్వంసం చేశారు. పోలవరం నిలిచిపోయింది. అవరావతి ఆగిపోయింది. పెట్టుబడులు తరలిపోయాయి.

2024 ఎన్నికల్లో ప్రజలు గెలవాలి, రాష్ట్రం నిలవాలి అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చరిత్రాత్మక తీర్పునిచ్చారు. నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. 94 శాతం స్ట్రైక్ రేట్, 57 శాతం ఓట్ షేర్‌తో కూటమిని దీవించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారాన్ని చేపట్టిన ఏడాదిలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్తుకు బాటలు వేసేలా పని చేశాం. తొలి సంతకం నుంచి సుపరిపాలన వైపు అడుగు వేశాం. సంక్షేమం, అభివృద్ధి, సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ప్రజల మద్దతు, మా సంకల్పం, దేవుడి దయతో విధ్వంసం నుంచి వికాసం వైపు ప్రయాణం చేస్తున్నాం.అని చంద్రబాబు తెలిపారు.మెగా డీఎస్సీ నియామకాలను ఈ నెలాఖరుకు పూర్తి చేస్తామన్నారు.

బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకూ నష్టం వాటిల్లదు

గోదావరి వృథా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలి. సముద్రంలోకి వృథాగా పోయే నీటినే వినియోగిస్తాం. బనకచర్లతో ఏ రాష్ట్ర నీటి ప్రయో జనాలకూ నష్టం వాటిల్లదు. దీనికి ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. ప్రకాశం జిల్లాను కరవు నుంచి బయటపడేసే వెలుగొండకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జులై నాటికి సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం.అని చంద్రబాబు వివరించారు.

మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ

పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించాం. మనది డెడ్ ఎకానమీ కాదు.. గుడ్ ఎకానమీ అని భరోసా ఇచ్చారు. రాష్ట్రానికి మళ్లీ పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం.అని ఏపీ సీఎం పేర్కొన్నారు.

ఏపీలో మహిళలకు 'ఉచిత బస్సు'.. ప్రారంభించిన సీఎం చంద్రబాబు

ఏపీలో మహిళలకు ఆర్టీసీలో ఉచితబస్సు ప్రయాణం పథకాన్ని సీఎం చంద్రబాబు ప్రారంభించారు. గుంటూరు జిల్లా ఉండవల్లి గుహల వద్ద ఈ పథకాన్ని ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం పవన్, మంత్రి లోకేశ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి సీఎం విజయవాడకు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా బస్సులో మహిళలతో సీఎం మాట్లాడారు. అంతకుముందు ఉండవల్లి గుహల వద్దకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి సీఎం చంద్రబాబుకు ఘనస్వాగతం పలికారు. అనంతరం విజయవాడలోని పండిట్ నెహ్రూ బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు, పవన్, లోకేశ్ మాట్లాడారు.

# శాంతి నికేతన్ స్కూల్ స్వాతంత్ర్య సంబరాలు





ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ ఆగస్టు 15 మండలం లోని గోదురు గ్రామంలో శాంతినికేతన్ పాఠశాలలో 79 వ స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, పిల్లలు ఆట పాటలతో అలరించారు పిల్లల్లో దేశభక్తిని పెంపొందించే విధంగా సైనికుల వేషాదారణ అలరించింది, గ్రామ కూడలిలో విద్యార్థులు నృత్యాలతో అలరించారు , పిల్లల నృత్యాలను చూసి పలువురు ప్రశంసించారు, ప్రధానోపాధ్యాయులు భూరం నారాయణ పాఠశాలలో జాతీయ జండాను ఎగురవేశారు,అనంతరం పిల్లలు డాన్సులు,స్పీచ్ లతో సంబరాలు చేసుకున్నారు స్వీట్ పంపిణీ చేసుకున్నారు

కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు భూరం నారాయణ,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లి దండ్రులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



మెట్ పల్లి అమృత్ తెలంగాణ ఆగస్టు 15 మెట్పల్లి లైన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో ఆగస్టు 15 జెండా పండుగ పురస్కరించుకొని ఈరోజు లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్మూలా శ్రీనివాసరావు గారు జాతీయ జెండాను ఎగరవేశారు అనంతరం కుట్టుమిషన్ శిక్షణ కేంద్రంలోని శిక్షణ పొందుతున్న వారికి ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈరోజు వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. అనంతరం కుట్టు మిషన్ కేంద్రంలో శిక్షణ పొందిన 15 మందికి శిక్షణ సర్టిఫికెట్లు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్మూల శ్రీనివాసరావు. ట్రెజర్ వేములవాడ చంద్రశేఖర్. జెడ్ సి పోలీస్ శ్రీనివాస్. లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు

# అట్టహాసంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

## కలెక్టరేట్ లో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య.







సందేశం ఇస్తున్న దృశ్యం



జిల్లా కలెక్టర్ ఆఫీస్ లో జాతీయ జెండాను ఎగురవేస్తున్న రాష్ట్ర ఫైనాన్స్ కమిషనర్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య

అమృత్ తెలంగాణ నిర్మల్ జిల్లా ప్రతినిధి శుక్రవారం కలెక్టరేట్ లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ కు అధికారులు పూల మొక్కలు అందజేసి ఘన స్వాగతం పలికారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఎగరవేశారు. జాతీయ గీతాలాపన, తెలంగాణ రాష్ట్ర గీతాలాపన చేసిన తర్వాత కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి వివరాలను ఆయన కూలంకషంగా వివరించారు. అధికారుల పనితీరుతో జిల్లా అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుస్తుందని చెప్పారు. జిల్లా అధికారులు సిబ్బంది మరింత ఉత్సాహంతో పని చేస్తూ, జిల్లా అభివృద్ధికి మరింత కృషి చేయాలని అన్నారు. వేడుకల్లో భాగంగా పాఠశాలల విద్యార్థులచే దేశభక్తి ఉట్టిపడేలా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నా. ఫైనాన్స్ కమిషనర్ కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి సాంస్కృతిక కార్యక్రమాల్లో పాలుపంచుకున్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. గత సంవత్సరం పదవ తరగతి ఫలితాల్లో జిల్లాలో ప్రథమ స్థానంలో నిలిచిన పలువురు ప్రభుత్వ పాఠశాలలకు చెందిన బాలబాలికలకు ఒక్కొక్కరికి పదివేల రూపాయల చొప్పున నగదు బహుమతిని అందజేశారు. జిల్లా ప్రణాళిక శాఖ, జిల్లా పౌర సమాచార శాఖ ఆధ్వర్యంలో వినూత్నంగా నిర్మల్ జిల్లాకు సంబంధించి మాసపత్రికను విడుదల చేశారు. విధి నిర్వహణలో ఉత్తమ పనితీరు కనబరిచిన జిల్లాలోని పలు శాఖల ఉద్యోగులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలను అందించారు. పలువురు పోలీసులకు సేవా పతకాలను అందజేశారు. అవార్డులు ఉత్తమ పనితీరుకు నిదర్శనమని, అవార్డులు లభించిన అధికారులు మరింత ఉత్సాహంతో పనిచేయాలని అన్నారు. పలువురు దివ్యాంగులకు ఉపకరణాలను అందించారు. కలెక్టరేట్ ఆవరణలో వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా ఎస్పీ జానకి షర్మిల, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, అదనపు ఎస్పీలు రాజేష్ మీనా, అవినాష్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఇతర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తాంసి మండలం మాజీ ఎంపీపీ సురుకుంట మంజుల శ్రీధర్ రెడ్డి కి శుభాకాంక్షలు వెలువ



జన్మదిన సందర్భంగా కేక్ తినబెడుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



జన్మదిన శుభాకాంక్షలు సందర్భంగా చిన్నారులతో శ్రీధర్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ శ్రీధర్ రెడ్డి... పేరు పరిచయం అక్కర్లేని వ్యక్తి తాంసి మండల అధ్యక్షునిగా పనిచేసిన అనుభవం మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాబురావు బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గెలుపును సునాయాసం చేయడంలో కీలకంగా మార్చిన వ్యక్తి అలాంటి నాయకుని జన్మదిన అంటే ద్వితీయ శ్రేణి నాయకులకు పండగే అందుకే తాంసి బీంపూర్ నాయకులు కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శుభాకాంక్షలు తెలిపిన వారిలో సదానంద్ మాజీసర్పంచ్ కప్పల రా అశోక్ పులి నారాయణ మాజీ జెడ్పిటిసి ముత్యాల రవీందర్ గడ్డం బాబు రెడ్డి మహేందర్ మాజీ ఎంపిటిసి కాంత్ రెడ్డి శ్రీనివాస్ వెంకన్న మాజీ సర్పంచ్ ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు



మాజీ ఎంపీపీ శ్రీధర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జామడి గ్రామస్తులు

# జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



జాతీయ జెండాని ఎగరేసిన నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ జాతీయ జెండాను ఎగురవేశారు. పాఠశాల విద్యార్థులతో కలిసి జాతీయ గీతాలపన చేశారు. అంతకుముందు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు కలెక్టర్ మిఠాయిలు, బహుమతులు అందజేశారు. అనంతరం జిల్లా పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ జాతీయ జండాను ఆవిష్కరించారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కలెక్టర్ క్యాంపు కార్యాలయ అధికారులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆడే గజేందర్ ని మర్యాద పూర్వకంగా కలిసిన డిగ్నూర్ గ్రామస్తులు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : నేరడిగొండ పట్టణ కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ బజార్హత్నూర్ మండలంలోని డిగ్నూర్ గ్రామస్తులు గారు మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు, త్వరలోనే సమస్యలు పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని ఆడే గజేందర్ తెలిపారు ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లెపూల నర్సయ్య మరియు గ్రామస్తులు పాల్గొన్నారులి

# 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అమృత్ తెలంగాణ: 79 వ స్వతంత్ర దినోత్సవ సందర్భంగా మాల సంక్షేమ నందు భవనమునందు జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మాట్లాడుతూ ఎందరో త్యాగాల పుణ్యమని మనకు స్వాతంత్రం వచ్చిందని మహనీయులను గుర్తు చేశారు మహనీయుల పుణ్యమే స్వాతంత్రం సమానత్వం కొరకు పాటుపడాలని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో వ్యవస్థాపక అధ్యక్షులు బేర దేవన్న మరియు సీనియర్ నాయకులు సింగర్ అశోక్ సంటి రవి డాక్టర్ శంకర్ , పోచన్న జండుగా పండుగను ఘనంగా జరుపుకోవడం జరిగినది. మల సంఘం నాయకులు పాల్గొన్నారు

# నిందితులను కఠినంగా శిక్షించాలి..



ముధోల్ : అమృత్ తెలంగాణ: తానూర్ మండలంలోని బోసి గ్రామంలో వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని బీజేపీ మండల నాయకులు అన్నారు. శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు .తానూర్ మండలంలోని బోసి గ్రామంలో గుర్తు తెలియని దుండగులు అర్ధరాత్రి ఐలమ్మ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణం అన్నారు. చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం దొరలపైన వీరోచితంగా పోరాటం చేసిన వీరవనిత అని పేర్కొన్నారు. విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను పట్టుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనియెడల బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కోరిపోతన్న, మాజీ ఎంపిటిసి దేవోజీ భూమేష్, నాయకులు ధర్మపురి సుదర్శన్, తాటివార్, రమేష్, ధర్మపురి శ్రీనివాస్, మేత్రిసాయినాథ్ ,బత్తినోళ్ల సాయి, గంగాధర్, కాసారం శ్రీకాంత్, మోహన్ యాదవ్, జీవన్, లవన్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ఆవిష్కర్తలకు టీజీఐసీ నుంచి ఇన్నోవేటర్ ఐడి కార్డులు


కరీంనగర్ :అమృత్ తెలంగాణ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కరీంనగర్‌లో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ (టీజీఐసీ) 18 మంది గ్రామీణ ఆవిష్కర్తలకు ఇన్నోవేటర్ ఐడి కార్డులను ప్రదానం చేసింది. ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి, ఇన్నోవేటర్లు తమ ఆలోచనలను సాకారం చేసి సమాజానికి అందించిన సానుకూల మద్దతును అభినందించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి (ఐఏఎస్), టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ తదితరులు హాజరయ్యారు. ఈ ఐడి కార్డులు ఇన్నోవేటర్లకు రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు, ప్రాధాన్యత కలిగించడంతో పాటు మార్కెట్ అవకాశాలను విస్తరించుకునే వేదికగా ఉపయోగపడనున్నాయి.

ఎంపికైన 18 మంది ఇన్నోవేటర్లు తమ సృజనాత్మక ఆలోచనలను విజయవంతమైన సంస్థలుగా రూపుదిద్దారు. వారి ఉమ్మడి కృషి ద్వారా రూ.20 కోట్లకు పైగా ఆదాయం సమకూర్చుకున్నారు. టీజీఐసీ వీరి అభివృద్ధికి తోడ్పడుతూ ఇప్పటివరకు రూ.1.75 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. టీజీఐసీ సీఈఓ మీరాజ్ ఫాహీమ్ మాట్లాడుతూ, “మా లక్ష్యం ప్రతి స్థాయిలోనూ ఇన్నోవేటర్లకు తోడ్పాటు అందించడం. ఈ ఐడి కార్డులు వారి సామర్థ్యానికి గుర్తింపుగా, కొత్త అవకాశాలకు ద్వారముగా నిలుస్తాయి” అన్నారు.

# నిందితుని ఆచూకీ తెలిపిన వారికి భారీ నగదు బహుమతి

**పట్టణంలోని మహిళ పై అత్యాచారానికి పాల్పడ్డ వ్యక్తి పోస్టర్ను ఆవిష్కరించిన ఆదిలాబాద్ డీఎస్పి, పట్టణ సిఐలు.**
**సీసీటీవీల ఆధారంగా నిందితున్ని గుర్తించిన పోలీసు యంత్రాంగం.**
**ఎత్తు 5.4 అడుగులు,మరాఠీ భాషను మాట్లాడగలిగే వ్యక్తి నిందితునిగా గుర్తింపు.**
**నేరానికి పాల్పడి, పర్లీ వైద్యనాథ్ ట్రైన్ ద్వారా పరారీ.**



**పై ఫోటోలో ఉన్న నిందితుడి యొక్క ఆచూకి తెలిపినచో భారీ బహుమతి ఇవ్వబడును.**

| ఎస్.పి., ఆదిలాబాద్ | డి.ఎస్.పి., ఆదిలాబాద్ | వన్‌టౌన్ పోలీస్, ఆదిలాబాద్ | ఇన్‌స్పెక్టర్, సిసిఎస్ |
|---|---|---|---|
| 87126 59900 | 87126 59914 | 87126 59918 | 87126 59965 |

**वरील फोटोतील आरोपींची ठावठिकाणा माहिती देणारांना मोठे बक्षीस देण्यात येईल**

| एस.पि., आदिलाबाद | डि.एस.पि., आदिलाबाद | वन टौन पोलीस, आदिलाबाद | इनस्पेक्टर,सि.सि.एस |
|---|---|---|---|
| 87126 59900 | 87126 59914 | 87126 59918 | 87126 59965 |

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ :ఈనెల 8వ తారీకు ఉదయం పట్టణంలోని ఒక మహిళపై అత్యాచారానికి పాల్పడిన నిందితుడు, స్థానిక ఆదిలాబాద్ రైల్వే స్టేషన్ గుండా పర్లి వైద్యనాథ్ ట్రైన్ లో పరారైన విషయం సిసిటీవీ ఆధారంగా జిల్లా పోలీసు యంత్రాంగం గుర్తించి, ఈరోజు నిందితున్ని అన్వేషణలో భాగంగా పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఆదిలాబాద్ ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి మరియు పట్టణ సిఐలు బి సునీల్ కుమార్, కె నాగరాజు మరియు నిందితుని అన్వేషణలో ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందం నిందితుని ఫోటో మరియు వివరాలకు సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించింది. నిందితుని ఆచూకీ తెలిపిన వారికి జిల్లా పోలీసు యంత్రాంగం తరపున భారీ ఎత్తున నగదు బహుమతి ఇవ్వబడును, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయని, ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి తెలిపారు. సమాచారం అందించిన వలసిన నంబర్లను పోస్టర్లలో విడుదల చేయడం జరిగిందని. ఆదిలాబాద్ డిఎస్పి 8712659914, ఆదిలాబాద్ ఒకటో పట్టణ సీఐ 8712659918, టూ టౌన్ సిఐ 8712659920, సిసిఎస్ ఇన్స్పెక్టర్ 8712659965 నంబర్లకు వివరాలను అందజేయాలని తెలిపారు. సీసీటీవీలో ఆధారంగా గుర్తించిన నిందితుని ఎత్తు దాదాపు 5.4 అడుగులుగా ఉంటుందని, మరాఠీ భాషను మాట్లాడే వ్యక్తిగా గుర్తించడం జరిగిందని తెలిపారు. నిందితుని పట్టుకోవడానికి 6 ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి, మహారాష్ట్ర తెలంగాణ లలో అన్వేషణ ప్రారంభించడం జరిగింది, సాధ్యమైనంత త్వరలో నిందితుని పట్టుకునే ప్రయత్నం చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్ టౌ సీఐ బి సునీల్ కుమార్, టూ టౌన్ సీఐ కె నాగరాజు,రూరల్ ఎస్ఐ వి విష్ణువర్ధన్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

**పలుచోట్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించి, స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకున్న శ్రీకాంత్ రెడ్డి**





రైతు వేదిక వద్ద పాల్గొన్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి




జాతీయ జెండాను ఎగరవేస్తున్న బోరంచు శ్రీకాంత్ రెడ్డి

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : 79 వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని వార్డు నెంబర్ 10 రాంనగర్ లో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. జాతీయ పథకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించి స్వాతంత్ర్య సమరయోధుల సేవలను స్మరించుకోవడం జరిగింది. కార్యక్రమంలో రాంనగర్ 10 వార్డ్ అధ్యక్షులు అన్వేష్ రెడ్డి, మావల మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, co – ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, కుదురుపాక సురేష్, గౌతమ్, ఏలేటి సురేష్ సాగర్, మోహన్, మారపాక మారుతీ, రెండ్ల రాజన్న, హక్కీ దినేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం మావల రైతు వేదిక లో అధికారులు, రైతులతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో గంగారెడ్డి , మావల ఎంపీడీవో భూమన్న , మావల కాంగ్రెస్ పార్టీ మండల్ అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, మాజీ కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, కుదురుపాక సురేష్, మరసకోల్ల గౌతమ్, రైతులు రెండ్ల రాజన్న, నానిగంటి నారాయణ రెడ్డి, గంగారెడ్డి, దొగ్గలి గంగయ్య, వినోద్, బట్టి పోచన్న, అట్లా నారాయణరెడ్డి, కుంట గౌరయ్య, అట్ల మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ లో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మైనార్టీ సోదరులతో కలిసి జాతీయ జెండా ని ఎగరవేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులు ఫహీమ్ , ఆయుబ్ , అబుజర్, ఆఫ్సార్ , సముల ఖాన్, అలీం ఖాన్, ఇమ్రాన్ ఖాన్, సల్మాన్ ఖాన్, అరిఫ్ ఖాన్, మావల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్, కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, కుదురుపాక సురేష్, మరసకోల్ల గౌతమ్ , రెండ్ల రాజన్న దినేష్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. రెడ్డి సంక్షేమ సంఘం ప్రతినిధులు కార్యక్రమంలో పాల్గొని మువ్వన్నెల జెండాను ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించడం జరిగింది. అటు జిల్లా కేంద్రంలోని పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో శ్రీకాంత్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ప్రభుత్వ ప్రధాన సలహాదారు శ్రీ మహమ్మద్ షబ్బీర్ అలీ జాతీయ పథకాన్ని ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.

# ఏక కాలంలో జిల్లా వ్యాప్తంగా నాకాబంది – అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై ప్రత్యేక దృష్టి







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ ఆదేశాల మేరకు, ఈరోజు సాయంత్రం 5:00 గంటల నుండి 7:00 గంటల వరకు నిర్మల్ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నాకాబంది నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో భాగంగా...

ప్రధాన చౌరస్తాలు, రహదారులు, చెక్‌పోస్టుల వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించి నంబరు ప్లేటు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అంతేకాకుండా వాహన పత్రాలు, లైసెన్స్, రిజిస్ట్రేషన్ మరియు ఇన్సూరెన్స్ లేని వాహనాలను గుర్తించి జరిమానా విధించారు.మరియు హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేస్తూ పట్టుబడ్డ వాహన చోదకులకు స్పాట్ చలనాలు వేయడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది వాహన చోదకులకు తెలియజేస్తూ ఎవరైన ఇన్సూరెన్స్ లేకుండా డ్రైవింగ్ చేసి రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తే వారి కుటుంబానికి ఎలాంటి ఆర్థిక సహాయం అందదు అని తెలియ జేశారు. ఈ అంశాలనుఅన్నింటిని గుర్తు పెట్టుకొని డ్రైవింగ్ చేయాలని సూచించారు. అంతేకాకుండా, జిల్లా వ్యాప్తంగా పోలీసులు అనుమానాస్పద వాహనాలతో పాటు వ్యక్తులను కూడా పూర్తిగా తనిఖీ చేశారు.ముఖ్యంగా అక్రమ రవాణా, మాదకద్రవ్యాలు, గంజాయి, నిషేధిత మద్యం,ఇతర నిషేధిత వస్తువులను గుర్తించి అడ్డుకోవడానికి ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల ద్వారా చట్టవిరుద్ధమైన వస్తువుల రవాణాను సమూలంగా అరికట్టడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఈ నాకాబందిలో ఇన్స్పెక్టర్లు, అన్ని స్టేషన్ల ఎస్ హెచ్ ఓ లు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ఎందరో మంది మహనీయుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వతంత్ర భారతం - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

**జిల్లా ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ.**
**క్యాంపు కార్యాలయంలో, పోలీస్ ముఖ్య కార్యాలయం లో త్రివర్ణ పతాకాని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.**
**తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుంటూ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుంది.**





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : గురువారం స్థానిక జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయం నందు మరియు పోలీసు ముఖ్య కార్యాలయం నందు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. సాయుధ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గౌరవ వందనాల నడుమ జాతీయ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం రావడానికి కారణం ఎందరో మంది మహనీయుల ప్రాణత్యాగమని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర పోలీసు సిబ్బంది దేశానికే గర్వకారణంగా ఉంటూ అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా అడుగులు వేస్తున్న సందర్భాన్ని గుర్తుచేశారు. సిబ్బంది అందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ సిబ్బందికి మిఠాయిలు పంచి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా ప్రజలకు పోలీసు సిబ్బందికి 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, ఎల్ జీవన్ రెడ్డి, హసిబుల్లా, కమతం ఇంద్ర వర్ధన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై అన్వర్ ఉల్ హక్, సీసీ కొండరాజు, సిఐలు, ఎస్సైలు సిబ్బంది రిజర్వ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ "దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల ఋణం మనం ఎప్పటికీ తీర్చలేము కానీ వారి ఆశయాలను కాపాడటం మన కర్తవ్యము." జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్ నిర్మల్ జిల్లా పోలీసు కార్యాలయం లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు దేశభక్తి తో చాలా ఘనంగా నిర్వహించబడ్డాయి. జిల్లా ఎస్పీ డాక్టర్ జి. జానకి షర్మిల, ఐపీఎస్ గారు ఉదయం 8:00 గంటలకు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసు బలగాల సత్కార గౌరవ వందనాన్ని స్వీకరించారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.

"స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధుల త్యాగాలను కొనియాడారు.దేశం కోసం ఎంతో మంది ప్రాణాలు అర్పించిన మహనీయుల ఋణం మనం ఎప్పటికీ తీర్చలేము కానీ వారి ఆశయ సాధన కొరకు ఎప్పుడూ మనం పాటు పడాలి ప్రజాస్వామ్యాన్ని, చట్టవ్యవస్థను కాపాడటం మనందరి బాధ్యత. ప్రతి పోలీసు ఉద్యోగి ప్రజల భద్రత కోసం, న్యాయపాలన కోసం కట్టుబడి ఉండాలి. నేరాల నియంత్రణ, మాదకద్రవ్యాల నిర్మూలన, సైబర్ నేరాల నివారణలో ప్రతిఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలి" అని పేర్కొన్నారు అనంతరం పోలీసు సిబ్బంది, డి పి ఓ సిబ్బందికి మిఠాయిలు పంచి పెట్టడం జరిగింది ఈ వేడుకల్లో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల ఐపిఎస్ తో పాటు, నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్, ఏఓ యూనస్ అలీ,ఇన్స్పెక్టర్లు,ఆర్ ఐ లు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ ఐ లు, డి పి ఓ సిబ్బంది,పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# స్వాతంత్రం కోసం పోరాడిన పోరాటయోధుల త్యాగాలను స్మరించుకుంటూ దేశ హితం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలనీ ఎంపీ నగేష్, ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన పలు కార్యక్రమాల్లో వారు ముఖ్య అతిథిగా హాజర్యయారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, బీజేపీ ఆఫీస్ లో ఎంపీ తో కలిసి ఎమ్మెల్యే జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేశారు. మున్సిపల్ కార్యాలయం అంబేద్కర్ చౌక్ గాంధీ చౌక్ లో జాతీయ జెండాను ఆవిష్కరించడం జరిగింది చేయడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్వాతంత్రం కోసం అమరులైన పోరాట యోధుల త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరిన్చుకోవలన్నారు. త్యాగధనుల ఆశయ సాధన దిశగా ప్రధాని నరేంద్ర మోడీ గారు సమర్ధవంతమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు బ్రహ్మానంద లాలా మున్నా. జోగు రవి. ఆకుల ప్రవీణ్. కృష్ణ యాదవ్. బోయర్ విజయ్ వేద వ్యాస్. రత్నాకర్ రెడ్డి రాము. రాజేష్ శ్రీనివాస్ రాకేష్ సునంద ధోని జ్యోతి స్వప్న పాల్గొన్నారు

# వాడవాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

రాయపోల్ :అమృత్ తెలంగాణ: 79 సంవత్సరాల స్వాతంత్ర దినోత్సవ వేడుకలు రాయపోల్ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. రాయపోల్ మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసిల్దార్ కృష్ణమోహన్ , పోలీస్ స్టేషన్ వద్ద ఎస్ఐ కుంచెం మానస , మండల వనరుల కేంద్రం ఎంఈఓ సత్యనారాయణరెడ్డి, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో బాలయ్య , ఐకెపి కార్యాలయం వద్ద మండల అధ్యక్షురాలు సౌందర్య, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి మహారాజు, రైతు వేదిక వద్ద వ్యవసాయ అధికారి నరేష్, గ్రామపంచాయతీ వద్ద పంచాయతీ ప్రత్యేక అధికారి బాలయ్య, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు నాగరాజు, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు హనుమంత రెడ్డి, కేజీబీవీ పాఠశాల వద్ద ఎస్ఓ సుగంధ లత, అంగన్వాడి సెంటర్ల వద్ద అంగన్వాడి టీచర్లు, యువజన సంఘాల కార్యాలయాల వద్ద సంఘాల అధ్యక్షులు, పార్టీ కార్యాలయ వద్ద పార్టీల అధ్యక్షులు జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించే 79 సంవత్సరాలు గడుస్తున్న సందర్భంగా స్వాతంత్రం యొక్క విశిష్టతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలయ్య, ఏపీఎం యాదగిరి, ఎంపీఓ శ్రీనివాస్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, దిశ కమిటీ సభ్యులు రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తప్పటి సుధాకర్, కల్లూరి శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రాజు గౌడ్, పాల రామాగౌడ్, పంచాయతీ కార్యదర్శి



శివకుమార్, అంగన్వాడి టీచర్లు రేఖ, పద్మ, ఆగమ్మ,సంతోష, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహుకరణ



రాయపోల్ :అమృత్ తెలంగాణ: విద్యార్థులు చదువుకుంటేనే బంగారు భవిష్యత్తు నిర్మించుకోవచ్చని రాయపోల్ మండల బిజెపి మాజీ అధ్యక్షులు రాజాగారి రాజా గౌడ్ అన్నారు. శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు వాటర్ ప్యూరిఫైయర్ బహుమతిగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు గ్రామ ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఎందరో మహానీయులు దేశ స్వతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించారు. వారి ఆశయాలు సిద్ధాంతాలను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు ముందుకు వెళ్లాలన్నారు. చదువుతోనే భవిష్యత్తు మారుతుందని తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు నిర్మాణం అవుతుందన్నారు. పాఠశాల విద్యార్థుల దాహార్తిని తీర్చి స్వచ్ఛమైన త్రాగునీరు అందించడానికి రూ. 15 వేలు విలువగల వాటర్ ప్యూరిఫైయర్ అందజేయడం జరిగిందన్నారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయ బృందం రాజా గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, ఏఏపీసి చైర్మన్ నర్సవ్వ, ఉపాధ్యాయులు రజిని, సుధాకర్, వరప్రసాద్, రాజయ్య, మోహన్, కరుణాకర్, ఇంద్రసేనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే టీడబ్ల్యూజే ఎఫ్ లక్ష్యం

భూపాలపల్లి :అమృత్ తెలంగాణ: జర్నలిస్టుల సంక్షేమమే తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ లక్ష్యమని, జర్నలిస్టు మరణిస్తే 5 లక్షలు ఎక్స్గ్రేషియా ఇవ్వాలని, హక్కులను సాధన కోసం పోరాటాలను ఉధృతం చేస్తామని టిడబ్ల్యూజెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బొక్క దయాసాగర్ అన్నారు. శుక్ర వారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుకు జీతభత్యాలు లేకుండా 24 గంటలు నిద్రాహారాలు మాని ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలుస్తూ పనిచేస్తున్నారన్నారు. జర్నలిస్టులు ఆర్థికంగా అభివృద్ధి చెందడం లేదని , జర్నలిస్టు ఆరోగ్య భద్రత లేక ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

జర్నలిస్టులు మరణిస్తే వారి కుటుంబానికి మీడియా అకాడమీ నుండి కేవలం లక్ష రూపాయలు మాత్రమే అందించి చేతులు దులుపుకుంటున్నారని ఐదు లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . మృతిచెందిన జర్నలిస్టు భార్యకు కేవలం 3వేల పెన్షన్ అందిస్తున్నారని ఇకనుండి 5వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వాలు జారీ చేసిన హెల్త్ కార్డులు పనిచేయకుండా పోయాయని పని ఒత్తిడి వలన అనేక మంది జర్నలిస్టులు అనారోగ్యం పాలవుతురని తెలిపారు. జర్నలిస్టులతో పాటు వారి కుటుంబాల ఆరోగ్య పరిస్థితులు గాలిలో దీపంగా మారాయని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన జర్నలిస్టుల కు ఆక్రిడిటేషన్ కార్డ్స్ అందించటం లో ప్రభుత్వం జాప్యం చేస్తుందన్నారు. అర్హులైన జర్నలిస్టులకు నివేశ స్థలాలను సంబంధించి పాలసీ ప్రకటించి ఇండ్ల స్థలాలు కేటాయించి ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ఆధునిక సమాజంలో వివిధ రకాల మీడియా సంస్థలు పుట్టగొడుగుల పుట్టు కోస్తున్నాయని పోటీ ప్రపంచాన్ని తట్టుకునేందుకు జర్నలిస్టులకు గడ్డుకాలం రాబోతుందని హెచ్చరించారు. మీడియా గడ్డు పరిస్థితులను అవగాహన చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన బాధ్యత జర్నలిస్టు యూనియన్ల భుజస్కందాలపై ఉందన్నారు. జర్నలిస్టు సమస్యల సాధన కోసం యూనియన్లకు



అతీతంగా పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని,రానున్న రోజులలో మీడియాస్థితిగతులు మరింత జటిలంగా మారనున్నాయని తెలిపారు. జర్నలిస్టుల హక్కులు సాధించేవరకు పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

యూనియన్ సభ్యత్వనమోదును పూర్తి చేసుకొని త్వరలోనే జిల్లా మహా సభలు నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందన్నారు. మంచి ఆలోచన విధానంతో పని చేసి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

అనంతరం టియుడబ్ల్యూ జే హెచ్(143)

టియుడబ్ల్యూజే (ఐజేయు) చెందిన కొందరు నాయకులు టిడబ్ల్యూజేఎఫ్ లో చేరడంతో వారికి దయాసాగర్ సభ్యత్వం అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా నాయకులు ఎర్రం సతీష్ కుమార్, గుజ్జ సారేశ్వర్ రావు, చెరుకు సుధాకర్, ములకల లక్ష్మారెడ్డి, దూలం కుమారస్వామి,జగన్, వెల్దండి సత్యనారాయణ, రహీం పాషా, సృజన్,ఆకుతోటప్రవీణ్,భూమిరెడ్డి,భాస్కర్, పాల్గొన్నారు.

# వైభవంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

పెద్దవంగర :అమృత్ తెలంగాణ: మండల వ్యాప్తంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో అధికారులు, ప్రత్యేకాధికారులు, ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ వీరగంటి మహేందర్, ఎంపీడీవో వేణుమాధవ్, ఎస్సై క్రాంతి కిరణ్, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏపీఎం ఎండీ మహమూద్ పాషా, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ గంగారపు స్రవంతి, బీసీ సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ అనపురం లింగన్న, ఎస్బీఐ బాంక్ మేనేజర్ అనిల్, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రత్యేకాధికారులు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు.


# కెల్విన్ క్లైయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ %ఋ% అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా షైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మళ్లీ షూటింగ్ కు సిద్ధమవుతున్న మహేష్


ఆర్ఆర్ఆర్ తర్వాత దర్శకధీరుడు రాజమౌళి, సూపర్ స్టార్ మహేష్ బాబు హీరోగా సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. ఎస్ఎస్ఎంబీ29 టైటిల్ తో తెరకెక్కుతున్న ఈ సినిమా కోసం దేశం మొత్తం ఎదురుచూస్తుంది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుపై అంచనాలు తారా స్థాయిలో ఉండగా, ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలు సృష్టించేలా రాజమౌళి దీన్ని తెరకెక్కిస్తున్నారు. కనీసం సినిమాను అనౌన్స్ కూడా చేయకుండానే ఎస్ఎస్ఎంబీ29ను మొదలుపెట్టి సెట్స్ పైకి తీసుకెళ్లి ఆల్రెడీ రెండు షెడ్యూల్స్ ను కూడా పూర్తి చేశారు రాజమౌళి. రెండు షెడ్యూల్స్ షూటింగ్ అయిపోయాక షూటింగ్ కు కాస్త గ్యాప్ ఇచ్చింది చిత్ర యూనిట్. ఈ గ్యాప్ లో ప్రియాంక చోప్రా మళ్లీ యూఎస్ వెళ్లగా రాజమౌళి తన డాక్యుమెంటరీ ఆర్ఆర్ఆర్: బిహైండ్ అండ్ బియాండ్ ప్రమోషన్స్ కోసం జపాన్ వెళ్లారు. ఇక హీరో మహేష్ బాబు తన ఫ్యామిలీతో కలిసి వెకేషన్ కోసం రోమ్ కు వెళ్లారు. వెకేషన్ కు వెళ్తూ ఎయిర్‌పోర్టులో మహేష్ తన పాస్‌పోర్ట్‌ను అక్కడున్న ఫోటోగ్రాఫర్లకు చూపించిన



వీడియో నెటిజన్లను ఆకట్టుకోవడంతో పాటూ నెట్టింట వైరల్ కూడా అయింది. అయితే ఇప్పుడు మహేష్ తన వెకేషన్ ను ముగించేసుకుని తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. హైదరాబాద్ కు వచ్చిన మహేష్ ఇప్పుడు మళ్లీ రాజమౌళి తో కలిసి సెట్స్ లో జాయిన్ అవడానికి రెడీగా ఉన్నారు. త్వరలోనే ఎస్ఎస్ఎంబీ29కు సంబంధించిన నెక్స్ట్ షెడ్యూల్ మొదలయ్యే అవకాశాలు కూడా ఉన్నాయి. ఈ సినిమాకు విజయేంద్ర ప్రసాద్ కథను అందించగా, ఫారెస్ట్ అడ్వెంచర్ గా ఎస్ఎస్ఎంబీ29 రూపొందుతుంది. ప్రియాంక చోప్రా కీలక పాత్రలో నటిస్తున్న ఈ సినిమాలో పృథ్వీ రాజ్ సుకుమారన్ కూడా నటిస్తున్నారు. ఆస్కార్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ ఎం.ఎం కీరవాణి సంగీతం అందిస్తున్న ఎస్ఎస్ఎంబీ29ను దుర్గా ఆర్ట్స్ బ్యానర్ లో కె.ఎల్ నారాయణ భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు. త్వరలోనే ఈ సినిమాను అనౌన్స్ చేస్తూ రాజమౌళి ప్రెస్ మీట్ నిర్వహిస్తారని ఫిల్మ్ నగర్ లో వార్తలు వినిపిస్తున్నాయి.

# బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా?


చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. టాలీవుడ్ నుంచి బాలీవుడ్ కి వెళ్లిన తర్వాత పూజాహెగ్డే ఎలాంటి పరిస్థితుల్లోకి వెళ్లిందో తెలిసిందే. తెలుగు అవకాశాలు కాదని మరి హిందీకి వెళ్లడంతో అక్కడ సీన్ ఒక్కసారిగా రివర్స్ అయింది. అవకాశాలు ఇచ్చినట్లే ఇచ్చి చేతిలో ఛాన్సులు లాక్కున్నట్లు కనిపించింది. వచ్చిన అవకాశాల్లో నటించిన అవి బాక్సాఫీస్ వద్ద నిరుత్సాన్నే మిగిల్చాయి. దీంతో చేతిలో కొత్త అవకాశాలు లేక..తెలుగు ఛాన్సులు రాక ఇబ్బంది పడింది. చివరికి ఎలాగూ ఉన్న పరిచయాలతో మళ్లీ టాలీవుడ్ ఛాన్సులు ఒడిసిపట్టు కుంటు న్నట్లు కనిపించింది. కానీ దురదృష్టం వెంటాడుతుంటే చేసేదేముంటుంది? కమిట్ అయిన ప్రాజెక్ట్ అర్ధంతరంగా ఆగిపోవ డంతో మళ్లీ డైలమాలో పడాల్సిన పరిస్థితి కనిపించింది. సరిగ్గా ఇదే సమయంలో హిందీలో అయితే ఈ అవకాశం కూడా ఎంతవరకూ నిజమో అన్న సందేహం సైతం తనలో తనకి కలిగింది. ఉంటుందా? ఊడుతుందా? అన్నది సెట్స్ కి వెళ్లేవరకూ నమ్మకం పెట్టుకున్నట్లు కనిపించన పరిస్థితి. తాజాగా తన సంతోషాన్నంతటిని సోషల్ మీడియా లో షేర్ చేసుకోవడంతో ఛాన్స్ నిజమే అని ఖరారైంది. సినిమా షూట్ లో పాల్గొన్నట్లు అమ్మడు రివీల్ చేసింది. రెండు రోజులుగా సెట్స్ కి వెళ్తున్న ట్లు తెలిపింది. దీంతో ఈ సినిమాలో తానే హీరోయిన్ అని మరోసారి కన్ఫమ్ చేసుకుంది. వచ్చిన అవకా శాలు చేజారిపోతే



ఎలా ఉంటుందో? అమ్మడికి ఇప్పుడు బాగానే అర్ధమైంది. షూటింగ్ లో జాయిన్ అయ్యాను? అన్న విషయాన్ని పూజాహెగ్డే కెరీర్ లో ఇంత వరకూ ఏ సినిమా విషయంలో చెప్పలేదు.




# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!




'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com